# భారత్ లో ఐటీ విప్లవానికి నాంది పలికిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 20:** దివంగత దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను టీ పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసం లో ఘనంగా నిర్వహించారు. దేశంలో పేద ప్రజల సంక్షేమానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చి విజయవంతంగా అమలు చేశారని ఐటీ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చిందంటే ముందు చూపుతో ఆనాడు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఐటీ విప్లవానికి నాంది పలికారు అలాగే గ్రామపంచాయతీ వ్యవస్థను పంచాయతీరాజ్ శాఖ వ్యవస్థల్లో ఎన్నో సంస్కరణలు చేసి ప్రతి గ్రామానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని నిత్యం పరితపించిన నాయకుడు యువతకు ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు అతి చిన్న వయసులో భారతదేశానికి ప్రధానమంత్రి అయి యువతకు ఒక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు అని గుర్తు చేస్తూ ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుండి కృషి



చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి సీనియర్ నాయకులు కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, టీ పీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి కల్లెడ గంగాధర్ తోగిటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సమరసత వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 20:** సెప్టెంబరు ఒకటో తారీఖున మెట్ పల్లి విఆర్ఎం గార్డెన్ లో జరిగే సామాజిక సమరసత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సామాన్య కుటుంబంలో జన్మించి సహాసకృత్యాలు చేసి మహారాణి గా ప్రజల వద్ద పాలనతో రాజ్యం చేసిన విలక్షణమైన ప్రతిభా వంతు రాలు లోకమాత అహల్య బాయ్ హెూల్కార్ జన్మించి 300ల సంవత్సరాలు సందర్భంగా త్రీ శశాబ్ద ఉత్సవాలు దేశమంతా జరిపి నిజాలు వెలికి తీసే ఆమె చేసిన న్యాయ సైన్య సంస్కృతిగా ధార్మిక రాజ్య నిర్వహణ సామర్థ్యాన్ని ప్రజలకు తెలియజేటకై మెట్ పల్లిలో నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు రాష్ట్ర మహిళా కన్వీనర్ సామాజిక సమరసత వేదిక కార్యంలో రుక్మిణి విశిష్ట అతిథిగా రాష్ట్ర కన్వీనర్ సామాజిక సమరసత వేదిక అప్పల ప్రసాద్ హాజరవుతారని ఈ కార్యక్రమానికి కుల మత వర్గ భేదం లేకుండా అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో బెజ్జారపు మురళి పొహర్ తుకారాం మట్టి భాస్కర్ తోపారపు నాగయ్య కొల్లెపు శ్రీనివాస్ గుంటుక గంగాధర్ పోతు లక్ష్మణ్ తోపారపు రాజేందర్ అడ్డగట్ల నర్సయ్య మ్యాడం గోపి,పెండెం శివానంద్ సజ్జనపు కృష్ణా నంద్ దేశ రాజు దేవలింగం వడ్డేపల్లి చిన్నయ్య అడ్డగట్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు







**మునగడం తో సహాయ చర్యలు చేపట్టిన దుండిగల్ కమిషనర్ కే. సత్యనారాయణ రావు**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 20:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునగడం తో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ రావు మంగళవారం హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. గండి మైసమ్మ చౌరస్తా లో భారీ వర్షాలతో గుంతలు ఏర్పడ్డాయి. ఓ వైపు జిల్లా కలెక్టర్ ఆదేశించినా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టకపోవడంతో సమస్య ఉత్పన్నమయ్యిందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. గండి మైసమ్మ చౌరస్తా లోని మియాపూర్ వెళ్లే ప్రధాన రహదారి లో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. అధికారుల పాపం ప్రజలకు శాపంగా మారింది. బహదూరపల్లి లోని ప్రైమర్క్ నిర్మాణ దారుడు,బాబ్బాకాన్ చెరువు కట్టు కాలువను చెర బట్టి భారీ బహుళ అంతస్తులు నిర్మిస్తుండటంతో దిశ దిన పత్రిక గతంలో వరుస కథనాలు ప్రచురించింది. రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు పలుమార్లు సర్వే నిర్వహించిన చర్యలకు వెనకడుగు వేశారు. రాత్రి కురిసిన భారీ వర్షం తో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షపు నీటితో పాటు,బాబ్బాకాన్ చెరువు అలుగు పారి ప్రధాన రహదారి తో పాటు లోతట్టు ప్రాంతాలు నీట మునగడం తో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. కాసులకు కక్కుర్తి పడుతున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల వైఖరితోనే అవస్థలు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత పరిష్కారానికి ప్రైమర్క్ నిర్మాణ దారుడు ఆక్రమించి నిర్మించిన కట్టు కాలువను తిరిగి నిర్మించాలంటూ ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తుంది.

# ఇది రైతు రుణ మాఫీ కాదు అబద్ధపు మాఫీ

**రైతులను రోడ్డు పైకి తెచ్చిన కాంగ్రెస్ ....**

**షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి**

**– లోక బాపు రెడ్డి జెడ్ పి మాజీ వైస్ చైర్మన్**

**హరి చరణ్ రావు మాజీ జెడ్పీటిసి నాగం భూమయ్య**

**షణ్ముఖ వెలుగు కథలాపూర్ ప్రతినిధి ఆగస్టు 20:** జగిత్యాల జిల్లా రైతు లకు రుణమాఫీ చేస్తానని రైతులందరికీ రుణ మాఫీ చేయకుండా కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాఫీ చేసిందని దేవుళ్ల పై ప్రమాణం చేసిన సీఎం రేవంత్ రెడ్డి రైతుల్ని మోసం చేశారని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి అన్నారు... ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణ మాఫీ చేయాలనీ డిమాండ్ చేశారు మంగళవారం . బీ ఆర్ ఎస్ పార్టీ మండల రైతాంగం ఆధ్వర్యంలో కథల పూర్ మండల కేంద్రం లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా లోక బాపు రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతులను నమ్మించి మోసం చేశాడని గాలి మాటలు చెప్పి రైతులను మళ్లీ ఆఫీసుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు ..దేవుడు లాంటి కేసీఆర్ ను కాదని కాంగ్రెస్ ను గెలిపిస్తే రాష్ట్ర వ్యాప్తంగా రైతులను రోడ్డుపై కూర్చోబెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. రైతును రాజును చేసేందుకు రైతు వేదికలు కట్టిన ప్రభుత్వం ఆనాటి కేసిఆర్ ప్రభుత్వానిది అని అన్నారు.. రైతులను మోసం చేయకుండా ఎలాంటి షరతులు లేకుండా



రైతులందరికీ రుణ మాఫీ చేయాలని ,చేయని పక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీ రైతులకు అండగా ఉండి రైతుల తరుపున పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు కల్లెడ శంకర్,బద్దం మహేందర్ రెడ్డి, కొండ ఆంజనేయులు,గుండారపు గంగాధర్,బొడ్డు బాలు,సోమ దేవేందర్ రెడ్డి,మల్యాల రమేష్, నాంపల్లి లింబాద్రి, ఎండి రఫీ,రిక్కల సంజీవ్ రెడ్డి ,ప్రతాప్ రెడ్డి,గజ్జెల స్వామి, పొతు శేఖర్,కొలి నరేందర్ రెడ్డి,గంగం గంగా రెడ్డి, ఎంజీ రెడ్డి,ఎజిబి మహేందర్,చెల్ల పల్లి అంజయ్య, జెల్ల వెను,శీలం మోహన్ రెడ్డి,అంబటి పురుషోత్తం,చిన్న నాగ మల్లేష్,కొమ్ముల కిషన్ రెడ్డి,పాలెపు రాజేష్,అన్నారపు నర్సయ్య,బత్తుల నరేష్,కల్లూరి రమేష్,నల్ల గంగాధర్, పాలెపు నర్సయ్య,రాయికంటి శేఖర్, బాల్క సంజీవ్, చెక్కపల్లి రాజు ,ప్రశాంత్,కాల్వ సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,మంచాల మహేష్,,తిరుజాని తదితరులు పాల్గొన్నారు

## నేటి భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**మాల మహానాడు నాయకులు పేరం మల్లయ్య**



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 20:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని పునః పరిశీలించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా నేటి బందును విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ బందులో మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొని 341 ఆర్టికల్ ను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమాలు చేయాల్సిన అవసరం మాల జాతి బుజాస్కందాల పై ఉందని జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపులను విజయవంతం చేయుటకు అన్ని మండల కేంద్రాలలో జిల్లా సెంటర్ లలో అన్ని రకాల వ్యాపార సంస్థలను దుకాణాలను అన్నిటిని బందు చేయించి స్తంభింప చేయాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఈ బందు కు ప్రజలు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ జిల్లా జిల్లా అధ్యక్షులు పుట్టే సుధాకర్ కొరివి దయానంద కుమ్మరి వీరబాబు రాయల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బెంగాల్ లో డాక్టర్ పై అఘాయిత్యానికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలి

**...సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 20:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ పై గ్యాంగ్ రేప్ చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్ని రకాల చట్టాలు తెచ్చినప్పటికీ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ ప్రభుత్వం జూనియర్ డాక్టర్ తల్లిదండ్రులను కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీన్ని బట్టి అక్కడి ప్రభుత్వం దోషులను కాపాడే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. రాజకీయ నాయకుల డ్రగ్స్ వ్యవహారం బయటకు వస్తుందనే ఉద్దేశంతో డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడి ఆ మరణానికి కారకులయ్యారని ఆరోపించారు. మహిళల మీద అత్యాచారం చేసిన దోషులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కళ్లెపు అడవయ్య ఇక్కిరి సహదేవ్ డివిజన్ నాయకులు నేరేడు స్వామి మారుజోడు సిద్దేశ్వర్ సబ్ డివిజన్ నాయకులు దార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయుష్ వృద్ధాప్య వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 20:** మహాదేవ్ పూర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో మంగళవారం రోజు ఆయుష్ యునాని వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు . ఈ శిబిరంలో వృద్ధులకు పలు వ్యాధులకు మందులు అందజేశారు . ఈ కార్యక్రమంలో డి పి ఎం చంద్ర కార్యదర్శి కల్పన డాక్టర్ నూరిన గౌహర్ ఫార్మసిస్ట్ సునీత ఎంఎన్ఓ శ్రీనివాస్ పి టి ఎస్ మధుకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓ మున్సిపాలిటీ సార్లూ మా కాలనీల వైపు కొంచెం తొంగి చూడండి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల 19న సాయంత్రం కురిసిన ఎడతెరిపి వర్షం కారణంగా మెయిన్ రోడ్డు తో పాటు పలు కాలనీలు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆలేరు ఎఎంసి మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలేరు పురపాలక సంఘాన్ని వేడుకొంటూ మా కాలనీల వైపు దృష్టి పెట్టి ప్రజా సమస్యలను తీర్చాలని ఆ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆలేరు పురపాలక సంఘం కమిషనర్ సిబ్బందితో చర్చించి అత్యవసర సహాయం కోసం ప్రజలకు ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాల సమయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు కాబట్టి పట్టణంలోని సిల్క్ నగర్ కుమ్మరి వాడ బ్రహ్మంగారి గుడి రోడ్డు బొడ్రాయి ప్రగతి విద్యాలయం తదితర లోతట్టు ప్రాంతాల ప్రజల బాగోగులను చూడాల్సిందిగా మున్సిపల్ అధికారులను కోరారు.

